సాక్షి ప్రకాశం

సోమవారం । 4 । మార్చి । 2024



పథకాలు అందాలంటే.. జగనన్నే రావాలి

పేదలకు పథకాలు అందాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలని మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. – 8లో..



గంజాయి గుట్టురట్టు

అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఎం.కిషోర్‌బాబు ఆదివారం తెలిపారు. – 8లో..

వాతావరణం

గరిష్టం/కనిష్టం 34/23

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. పొగమంచు కురుస్తుంది.

న్యూస్‌రీల్

7న కొండపిలో మెగా జాబ్‌మేళా



జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): కొండపి మండల కేంద్రంలోని సీతారామ కళ్యాణ మండపంలో ఈనెల 7వ తేదీ గురువారం స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తన సహకారంతో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జాబ్‌మేళా గోడపత్రికను ఆవిష్కరించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో సుమారు 70 కంపెనీలు పాల్గొంటాయని, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన వారు కూడా ఈ మేళాకు రావచ్చన్నారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొనే కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగులకు అవసరమైన అన్ని రకాల వసతులతో పాటు భోజన వసతి కూడా తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు.

ఇన్విజిలేటర్లుగా ఉన్న ఉపాధ్యాయులు రిలీవ్ కావాలి

ఒంగోలు: ప్రైవేటు జూనియర్ కాలేజీలలో ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు తక్షణమే పరీక్షల విధుల నుంచి రిలీవ్ కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.సుభద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆదేశాల మేరకు రిలీవ్ అయిన ఉపాధ్యాయులు సోమవారమే వారి పాఠశాలల్లో విధుల్లో చేరాలన్నారు. ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి మినహాయింపూ లేదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 4వ ఫార్మేటివ్ అసెస్‌మెంట్ సిలబస్ పూర్తిచేయాలని, సిలబస్ పూర్తిచేయకుండా సమ్మేటివ్ 2 పరీక్షలకు విద్యార్థులను హాజరుపరిస్తే నేరంగా భావిస్తామని హెచ్చరించారు. ప్రతి ఉపాధ్యాయుడు అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తిచేసి పరీక్షలకు సంసిద్ధులను చేయాలని, మండల, ఉప విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వలంటీరు.. అందరి నేస్తం

- ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల ముంగిటకు తీసుకెళ్తున్న మీ సేవలు అమూల్యం
- ప్రభుత్వంతోపాటు నేను మీకు అండగా ఉంటా
- ఇలాంటి మీ వ్యవస్థపై ప్రత్యర్థులు దుర్మార్గంగా మాట్లాడుతున్నారు
- అటువంటి వారికి గుణపాఠం చెప్పాలంటే మళ్లీ మన ప్రభుత్వం రావాల్సిందే
- ఇళ్లపట్టాలు పొందిన దంపతులకు దుస్తులు పంపిణీ
- రేపటి నుంచే పంపిణీ ప్రక్రియ ప్రారంభం
- 'వలంటీర్లకు వందనం'లో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



గ్రామ, వార్డు వలంటీర్ల సేవలకు వందనం కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు: ''వలంటీర్ లేని వ్యవస్థను నేడు ఊహించలేం. అంతగా మీ సేవలు ప్రజల మనస్సులు హత్తుకున్నాయి. అందుకే అభివృద్ధికి చిరునామాగా వలంటీర్లు మారారు'' అని మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఏ1 ఫంక్షన్ హాలులో నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ''గడప గడపకు ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లి వాటిపట్ల అవగాహన కల్పించి వారికి ఆ పథకాలు దక్కేలా చేసింది మీ సేవలు మాత్రమే. సేవ చేస్తున్న మీ పట్ల ప్రతిపక్షాలు దుర్మార్గంగా మాట్లాడుతుండడం బాధాకరం. వలంటీర్లు అంటే ఏ ఒక్క పార్టీకి సేవలు అందించిన వారు కాదు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలు తూచా తప్పక పాటిస్తూ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ దక్కేలా చేసిన ప్రభుత్వం మనది. నేను విన్నాను...నేను ఉన్నాను అని సీఎం అంటున్నారంటే ఆయన విన్న సమస్యకు పరిష్కారంగా పథకాన్ని ప్రారంభిస్తే సీఎం తరఫున ప్రతి ఇంటికీ ఆ పథకాలను అందిస్తూ నేను ఉన్నాను అని ఆయన తరఫున భరోసా అందిస్తున్న మీ సేవలు సామాన్యమైనవి కావు. ప్రభుత్వంతో పాటు నేను కూడా మీకు అండగా ఉంటా. ప్రస్తుతం పంపిణీ అవుతున్న పథకాల్లో అన్ని పార్టీల వారు ఉన్నారు. మేము టీడీపీ.. మాకు పథకం వద్దు అని ఎవరైనా చెబుతున్నారా? నేను మాటపై నిలబడే వ్యక్తిని. పట్టాలు ఇస్తేనే పోటీచేస్తానని చెప్పాను. నేడు పంపిణీ చేశాను కాబట్టే పోటీలో ఉన్నాను. ఇంతకుముందు డబ్బులు ప్రభుత్వం ఇవ్వదు అంటూ ప్రచారం, నేడు డబ్బులు ఇస్తే దొంగ పట్టాలు అంటూ తప్పుడు ప్రచారం, ఇలా చేయడానికి సిగ్గుండాలి. ఇళ్ల పట్టాలు పొందిన వారికి నావంతుగా ప్రతి ఒక్క మహిళకు చీరెను పుట్టింటి కానుకగా ఇవ్వాలనుకున్నాను. కానీ నేడు దంపతులు ఇద్దరికీ ఇవ్వనున్నాను. తాజాగా పది కిలోమీటర్ల దూరంలో పట్టాలు ఇస్తున్నారని విమర్శిస్తున్నారు, కానీ కార్పొరేషన్ పరిధిలో రెండు టౌన్‌షిప్‌ల నిర్మాణం చేపడుతున్నాం. జనార్దన్ కొత్తపట్నం మండలంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టి ఆయనేదో ఆయన ఇంటి పక్కన నివాసాలు కేటాయిస్తున్నట్లు చెప్పడాన్ని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలి. ప్రతి ఇంటి పట్టా విలువ రూ.10 లక్షలు అయ్యేటట్లు చేసే బాధ్యత నాది'' అని బాలినేని అన్నారు.

నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ వలంటీర్లు అంటేనే జగనన్న సైన్యం అని, అటువంటి వ్యవస్థను తప్పుపడుతూ మాట్లాడుతున్న సైకోలకు బుద్ధిచెప్పాలంటే 2024లో మళ్లీ మన ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేడు సేవ మిత్ర, సేవా రత్న, సేవ వజ్ర పేరుతో నియోజకవర్గంలోని 1258 మందికి రూ.1.91 కోట్లకుపైగా నగదు బహుమతులు అందిస్తారన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్‌రావు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఇటీవల పంపిణీ చేసిన పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వెలనాటి మాధవరావు, వేమూరి సూర్యనారాయణ, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షులు కటారి శంకర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోలి తిరుపతిరావు, పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్ వాకా బసివిరెడ్డి, ఒంగోలు ఎంపీపీ పల్లప్రోలు మల్లిఖార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ జలీల్, గంటా రామానాయుడు, బొమ్మినేని మురళి, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కొమ్మూరి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు. సేవ వజ్ర అవార్డు కింద రూ.45 వేలు చొప్పున ఇద్దరికి, సేవ రత్న అవార్డు కింద ఒక్కొక్కరికి రూ.30 వేలు చొప్పున 12 మందికి, సేవ మిత్ర అవార్డు కింద ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున 1244 మందికి నగదు అవార్డులు పంపిణీ చేశారు. మొత్తంగా రూ.1,91,60,000 వలంటీర్ల సేవలకు ప్రోత్సాహంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్తపట్నం మండలానికి చెందిన 25 మంది వైఎస్సార్ సీపీలో చేరారు.

మంచిని పెంచే ఆలోచనకు ప్రతి రూపమే వలంటరీ వ్యవస్థ



ఏదైనా ఒక ఆలోచన సమాజంలో మంచిని పెంచేలా, ప్రజలకు మేలు చేసేలా ఉండాలి. అటువంటి జగనన్న ఆలోచనకు ప్రతి రూపమే వలంటరీ వ్యవస్థ. గతంలో పంచాయతీల వద్ద పెన్షన్ కోసం పడరాని పాట్లు పడుతూ వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు పడిన వేదనను కళ్లారా చూశా. కానీ ఆ సమస్య మా ద్వారానే తీరుస్తూ అటువంటి మంచి కార్యక్రమంలో మాకు సేవచేసేందుకు ముందుకు వచ్చిన జగనన్నకు హ్యాట్సాఫ్.

– పావని, వలంటీర్, కొత్తపట్నం

ఊరికి సేవచేసుకునే భాగ్యం కలిగింది



వలంటీర్ అంటేనే స్వచ్ఛందంగా సేవలు అందించడం. అటువంటి పథకంలో మమ్మల్ని భాగస్వాములను చేసి ఊరికి సేవలు అందించేలా అవకాశం కల్పించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్న. ఇటువంటి కార్యక్రమం దేశంలోనే ప్రప్రథమం. కరోనా సమయంలో ప్రతి వలంటీర్ అందించిన సేవల వల్లే మన రాష్ట్రంలో కరోనా మరణాలు తక్కువ. ఇందుకు వలంటీర్‌గా నిజంగా నేను గర్విస్తున్నా.

– షంబిత్ కుమార్, వలంటీర్, కరవది



సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులు అందుకున్న గ్రామ, వార్డు వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, మేయర్ గంగాడ సుజాత

ప్రతినెలా ఆశీర్వాదం పొందుతున్నాం



ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రతి నెలా ఒకటో తేదీ మేము పెన్షన్లు అందిస్తున్నాం. ఉదయం 4.30 గంటల నుంచే మేము విధుల్లో ఉంటాం. ఈ సమయంలో మేము ఇంటి తలుపు తట్టి మరీ డబ్బులు ఇస్తుంటే వారు మాపట్ల కనబరిచే ప్రేమ, అభిమానం జీవితంలో మరువలేనిది. కరోనా సమయంలో కుటుంబ సభ్యులు సైతం రోగం గురించి విలవిల్లాడితే మేము మాత్రం మాకు కేటాయించిన క్లస్టర్‌లోని జనం ఆరోగ్య స్థితిని ప్రతిరోజూ ప్రభుత్వానికి అందించగలిగాం. మా పనులు మేము చేసుకుంటూ అందిస్తున్న ఈ సేవ నిజంగా మాకు జీవితంలో ఎనలేని తృప్తిని అందిస్తుంది.

– చింతాబత్తిన సావిత్రి, వలంటీర్, వజ్ర అవార్డు గ్రహీత, కోటవీధి

మానసిక సంతృప్తికి వెలకట్టలేరు:



నా క్లస్టర్‌లో ఒక వృద్ధ జంట ఉంది. వారి కొడుకు సుదూరంగా ఉంటారు. అయితే వీరి పేర్లు వాళ్ల కార్డులో ఉండడంతో వీరికి పెన్షన్ రాని పరిస్థితి. అలాగని వీరిని చూస్తే తిండితిప్పలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పరిస్థితిని ఉన్నతాధికారులకు, అటు నుంచి ప్రభుత్వానికి తెలియజేయగానే ఆయన కార్డును సెపరేట్ చేసి పెన్షన్ అందించారు. నిజంగా ఆ రోజు ఆ వృద్ధునికి పెన్షన్ ఇస్తుంటే వారు పొందిన ఆనందం అంతా ఇంతా కాదు. నిజంగా ఇది నాకు జీవితాంతం మరువలేని సంతృప్తిని కలిగిస్తుంది.

– కొల్లి రాజేశ్వరి, వలంటీర్, వజ్ర అవార్డు గ్రహీత, ధారావారితోట

అభివృద్ధి అంటే పేదవాడు అభివృద్ధి చెందడం



అభివృద్ధి అంటూ నిత్యం చెబుతున్నారు. కానీ నిజమైన అభివృద్ధి అంటే పేదవాడు అభివృద్ధి చెందడమే. పెత్తందారులు అప్పులు చేసి ఆర్థికంగా ఎదుగుతుంటారు. కానీ పేదవానికి అప్పు ఇచ్చేవాడు కూడా ఉండదు..మరి వారు ఎలా జీవించాలి. అటువంటి దుర్భర పరిస్థితి నుంచి ప్రజలను రక్షించుకోవాలి, వారు కూడా ఆర్థికంగా ఎదగాలి అనే దృక్పథంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నారు. ఇటువంటి మంచి చేసే ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత సేవలు అందిస్తున్న మాపై ఎంత ఉందో ఆ సేవలు పొందుతున్న ప్రతి లబ్ధిదారునికి అంతే ఉంది. నేను ఒక పేద మహిళను కాబట్టే నేను బాధను చెప్పగలుగుతున్నా. నిస్వార్థంగా సేవలు అందిస్తున్న మాపై విషం చిమ్మేవారికి సరైన గుణపాఠం చెప్పేందుకు మేము సిద్ధమే.

– గీతాంజలి, వలంటీర్

కొండపిని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతా

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): కొండపి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతానని అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ, స్వంత నిధులతో బ్యాటరీ ట్రైసైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సురేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 4వ విడత సీఎం రిలీఫ్ ఫండ్ 27 మందికి రూ.27.23 లక్షల చెక్కులు అందజేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు పలు విడతలుగా 68 మందికి రూ.84.07 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశామన్నారు. ఇంకా నా వద్ద 155 అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, త్వరలో 5వ విడత రిలీఫ్ ఫండ్ చెక్కులు అందిస్తారని చెప్పారు. నియోజకవర్గంలో కోటి రూపాయల పైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇవ్వాలన్న లక్ష్యంగా పెట్టుకున్నానని, త్వరలో ఆ లక్ష్యాన్ని సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వ వైభవం తీసుకొచ్చారని ఈ పథకం కింద 3,200 కు పైగా వ్యాధులను చేర్చారన్నారు. ఈ పథకం కిందకు రాని వ్యాధులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తారన్నారు. మండలంలోని తీరప్రాంత గ్రామాలైన మత్స్యకార కాలనీల్లో తన స్వంత నిధులతో గ్రావెల్ రోడ్లు ఏర్పాటు చేశానన్నారు. ఇటీవల పాకల గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నానని, వారి సూచనల ప్రకారం గ్రావెల్ రోడ్లు వెంటనే ఏర్పాటు చేయించానన్నారు. తన దృష్టికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించడమే తన ప్రధాన కర్తవ్యమని.. నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో త్వరలో సుమారు 70కి పైగా టెక్ మహీంద్రా, అరబిందో ఫార్మా, ముత్తూట్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇసుజు మోటార్స్ వంటి ప్రధాన కంపెనీలతో జాబ్‌మేళా నిర్వహిస్తానన్నారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొనే కంపెనీలకు, నిరుద్యోగ యువకులకు భోజన సౌకర్యంతో పాటు అవసరమైన అన్నిరకాల వసతులు తన స్వంత నిధులతో ఏర్పాటు చేస్తానన్నారు. నిరుద్యోగ యువకులకు ఒంగోలు పరిసర ప్రాంతాల్లో నెలకు సుమారు రూ.30 నుంచి రూ.35 వేల జీతం వచ్చేలా ఉద్యోగావకావకాశాలు కల్పిస్తానన్నారు. ఈ ఉద్యోగాలకు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ అర్హత ఉంటే సరిపోతుందన్నారు. నిరుద్యోగ యువకులు ఉద్యోగం చిన్నది అని చూడకుండా ముందు ఏదో ఒక ఉద్యోగంలో చేరాలని.. తరువాత అనుభవ రీత్యా మంచి ఉద్యోగాన్ని పొందవచ్చని సూచించారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ:

దివ్యాంగులు ఇద్దరికి మంత్రి సురేష్ తన స్వంత నిధులతో ఒక్కొక్కటి రూ.40 వేల అంచనా వ్యయంతో బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను ఉచితంగా అందజేశారు. పేదవారిని ఆర్థికంగా ఆదుకోవటమే తన నైజమని నియోజకవర్గంలో రెండు నెలల కాలంలో ఎంతో అభివృద్ధి చేశానని, మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. మీకే సమస్య వచ్చినా నా వద్దకు రావచ్చని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నియోజకవర్గంలోని ఆరు మండలాల లబ్ధిదారులకు మంత్రి సురేష్ స్వయంగా అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, పల్లపోలు బాలకోటిరెడ్డి, మల్లవరపు రాఘవరెడ్డి, బత్తిన మదన మనోహర్‌రావు, ఎంపీపీ కట్టా శోభారాణి, కొండాబత్తిన మాధవరావు, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుక్కా కిరణ్‌కుమార్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి రాపూరి ప్రభావతి, మండల జేసీఎస్ కన్వీనర్లు తన్నీరు సుబ్బారావు, పిల్లి తిరుపతిరెడ్డి, తాటికొండ రామచంద్రరావు, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చిన్నారుల బంగారు భవిష్యత్తుకు

భరోసానిద్దాం



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ దినేష్ కుమార్

- ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలినేని, కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు టౌన్: చిన్నారుల బంగారు భవిష్యత్తుకు భరోసా ఇచ్చేందుకు ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చెప్పారు. స్థానిక మంగమూరు డొంక వద్ద ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఆదివారం ఆయన కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి పిల్లలకు పోలియో వ్యాక్సిన్ చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ... కేవలం రెండు చుక్కలు వేయించడం వలన చిన్నారులు అంగవైకల్యం బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. 4, 5 తేదీల్లో కూడా వ్యాక్సిన్ వేస్తారని, ఏదైనా కారణం వలన చిన్నారులకు పోలియో చుక్కలు వేయించకపోతే తమ సమీపంలో ఉన్న సచివాలయంలో సమాచారం ఇస్తే వైద్య సిబ్బంది ఇంటి వద్దకు వచ్చి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. పోలియో మహమ్మారిని సమాజం నుంచి తరిమేసేందుకు ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుంచి 5 సంవత్సరాల వయసు 2.50 లక్షల మంది చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 18 అర్బన్ హెల్త్ క్లినిక్ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 1840 బూత్‌లు ఏర్పాటు చేశామని, 7700 మంది సిబ్బందిని నియమించామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలు, బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కూడళ్లలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని నగర మేయర్ గంగాడ సుజాత కోరారు. తొలుత ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ దినేష్ కుమార్ మంగమూరు డొంకలోని హెల్త్ క్లినిక్‌ను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు చేస్తున్న చికిత్సలు, పరీక్షల వివరాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జేడీ డా.కామేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.ఎస్ రాజ్యలక్ష్మి, డీఐఓ డా. పద్మజ, డీపీఎంఓ డా.వాణిశ్రీ, ఎంఓ డా. హిమబిందు, డెమో శ్రీనివాసరావు, వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

99.01 శాతం పోలియో చుక్కలు వేసిన సిబ్బంది

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పి.పద్మజ తెలిపారు. జిల్లాలో 2,40,958 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని అధికారులు నిర్ణయించగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పల్స్ పోలియోలో 2,38,580 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. మొత్తం 99.01 శాతం మేర పోలియో చుక్కలు వేసినట్లు వివరించారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

- పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ
- వైఎస్సార్ సీపీలో చేరిన ముస్లిం కుటుంబాలు
- పరిచయ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మేరుగు నాగార్జున



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ముస్లిం కుటుంబాలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున



చీమకుర్తిలో కార్యకర్తల పరిచయ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

చీమకుర్తి: పేదలకు సంక్షేమ పథకాలు నిరంతరం అందాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. ఆదివారం రాత్రి చీమకుర్తిలోని 1, 2, 14, 15 వార్డుల పరిధిలో సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో జరిగిన కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేద్దామన్నారు. సీఎం ఆదేశాల మేరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఎస్ఎస్‌పీ కాలనీలో ముస్లిం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ముస్లిం కుటుంబాలకు మంత్రి మేరుగు నాగార్జున పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, స్థానిక కౌన్సిలర్‌లు గోగినేని అనసూర్యమ్మ, కాశమ్మ, సోమా శేషాద్రి, బీమన వెంకట్రావు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గోగినేని వెంకటేశ్వర్లు, జీ.ఓబుల్‌రెడ్డి, కౌన్సిలర్ తప్పెట బాబూరావు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇళ్ల స్థల పత్రాల పంపిణీ

- ఒంగోలులో 20,840 మందికి పంపిణీ చేసేందుకు చర్యలు
- ఇంకా రిజిస్ట్రేషన్ జరగాల్సింది 1,400 మాత్రమే
- ఇళ్లు కట్టుకోవాలనుకునే వారు వెంటనే నిర్మించుకోవచ్చు
- ప్రభుత్వమే కట్టివ్వమన్నా.. లబ్ధిదారుల నుంచి లేఖలు తీసుకుని చర్యలు
- రిజిస్ట్రేషన్ పట్టాలు పొందిన దంపతులకు నూతన వస్త్రాలు పంపిణీ
- రోజుకు 6 నుంచి 7 డివిజన్లలో పంపిణీ
- తొలుత 9వ డివిజన్ నుంచి ప్రారంభం


ఇళ్ల స్థల పట్టాల పంపిణీని ప్రారంభిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పక్కన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, మంత్రి సురేష్, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మేయర్ గంగాడ సుజాత (ఫైల్)

ఒంగోలు: నగరంలోని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థల పట్టాలు పంపిణీ చేస్తేనే ఎన్నికల్లో పోటీచేస్తానని చెప్పిన ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి.. ఇచ్చిన మాట ప్రకారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పట్టాల పంపిణీ మహోత్సవాన్ని అట్టహాసంగా ప్రారంభించిన విషయం విదితమే. అందులో భాగంగా రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల స్థల పత్రాలను నేటి నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

1400 మినహా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి...

పెద్దలకు ఒకరకంగా, పేదవాళ్లకు మరో రకంగా ఇళ్లపట్టాల పంపిణీ ప్రక్రియను ప్రభుత్వం పక్కన పెట్టింది. అందరికీ ఒకే రకంగా ఉండాలంటూ నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చింది. పేదలు సైతం పదేళ్ల తర్వాత తమ స్థలాలను వారి కుటుంబ అవసరాలకు అమ్ముకునే స్వేచ్ఛను కల్పించింది. అంతేగాకుండా వివాదాలు ఏర్పడకుండా పట్టాను పక్కాగా రిజిస్ట్రేషన్ చేసి పత్రాలు అందిస్తోంది. లబ్ధిదారులను సంబంధిత పట్టా స్థలంలో ఉంచి ఫొటో తీసి జియో ట్యాగింగ్ కూడా చేసింది. దీనివల్ల ఆ పట్టా పూర్తి సేఫ్‌గా ఉంటుంది. దీనివల్ల వివాదాలకు స్వస్తి పలికింది. అంతేగాకుండా వాటిని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడంతో వారి భవిష్యత్ అవసరాల సమయంలో తనఖా పెట్టుకోవడం, విక్రయించుకోవడం వంటివాటికి కూడా అవకాశం కల్పించింది. ఇటీవల సీఎం చేతులమీదుగా 20,840 మందికి ఇళ్ల పట్టాల పంపిణీని ప్రారంభించగా, వాటిలో 1400 మినహా మిగిలిన వాటన్నింటికీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేశారు. అందుకోసం పగలూరాత్రీ తేడా లేకుండా సచివాలయాల సిబ్బంది కృషి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాలలో 70 శాతమే పూర్తవగా, ఒంగోలులో మాత్రం 93 శాతం పూర్తవడం గమనార్హం.

నేటి నుంచి డివిజన్లలోనే పట్టాల పంపిణీ...

నగరంలోని కార్పొరేషన్ డివిజన్లలో ఎక్కడికక్కడే పట్టాల పంపిణీని స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఒంగోలు నగరానికి ఈశాన్య దిక్కున ఉన్న 9వ డివిజన్ నుంచి ప్రారంభిస్తామని ప్రకటించారు. గతంలో పట్టాలు ఇవ్వడమే తమ ధ్యేయంగా ప్రకటించారు. తర్వాత పట్టాతో పాటు చీర కూడా పుట్టింటి కానుకగా ఇస్తామన్నారు. కానీ, నేడు పట్టా పొందిన మహిళ భర్తకు కూడా ప్యాంటు, షర్టు బిట్లను చీరతో పాటు అందిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక పులివెంకటరెడ్డి కాలనీలో ఉన్న 100 అడుగుల రోడ్డులో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. అదే విధంగా 3వ డివిజన్, 5వ డివిజన్, 11వ డివిజన్లలో కూడా సోమవారమే ఈ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

ఇళ్లు కట్టుకోవాలనుకుంటే తక్షణమే చర్యలు



ఇంటి పట్టా పొందిన వారు తమ ఇంటిని తాము నిర్మించుకోవాలని భావిస్తే.. వారు మరుసటిరోజు నుంచే ఇళ్లు నిర్మించుకోవచ్చని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఆ మేరకు రిజిస్ట్రేషన్ చేసిన ఇంటి పట్టాను మంజూరు అందిస్తున్నామన్నారు. సీఎం చేతులమీదుగా పట్టాలు పంపిణీ చేస్తే.. దొంగ పట్టాలంటూ అవమానించేవారికి పేద ప్రజానీకం గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన వారందరికీ వారం రోజుల్లోగా పత్రాల పంపిణీ పూర్తిచేస్తామన్నారు. అంతేగాకుండా ఎవరైనా ఇంటిని ప్రభుత్వమే కట్టివ్వమని కోరితే.. అటువంటి వారి వద్ద నుంచి ప్రభుత్వం లేఖలు తీసుకుని వారికి సొంతింటిని నిర్మించి ఇచ్చే బాధ్యత కూడా తీసుకుంటుందని ఎమ్మెల్యే బాలినేని తెలిపారు.

– బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే

క్లుప్తంగా

గంజాయి గుట్టురట్టు

- ఒంగోలు డీఎస్పీ ఎం కిషోర్‌బాబు



విలేకరుల సమావేశంలో ఒంగోలు డీఎస్పీ కిషోర్‌బాబు

సింగరాయకొండ(మర్రిపూడి): అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠా గుట్టు రట్టు చేసి నిందితులు ముగ్గురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఒంగోలు డీఎస్పీ ఎం కిషోర్‌బాబు తెలిపారు. సింగరాయకొండ సర్కిల్ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో కేసు పూర్వాపరాలను డీఎస్పీ వివరించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రం రాయగడ జిల్లా గోరఖ్‌పూర్‌లోని చందన్‌కుట్రగుడా గ్రామానికి చెందిన నరేంద్రనాయక్, లక్ష్మణ్‌నాయక్‌లను టంగుటూరు సమీపంలోని జూనో బేకరి వద్ద అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.27 లక్షల విలువైన 48 కేజీల గంజాయిని, కేరళ రాష్ట్రం తిరువనంతపురం వడక్కే కొట్ట గ్రామానికి చెందిన బేబే కుట్టప్పన్‌ను టోల్‌ప్లాజా సమీపంలోని బాపూజీ కాలనీ వద్ద అదుపు లోకి తీసుకుని రూ.5 లక్షల విలువైన 8 కేజీల 300 గ్రాముల గంజాయిని శనివారం స్వాధీనం చేసుకుని వారిని విచారించినట్లు వివరించారు. నరేంద్ర నాయక్, లక్ష్మణ్‌నాయక్‌లు ఒడిశా నుంచి గంజాయి తీసుకొచ్చి పలు ప్రైవేటు బస్సుల్లో మారుతూ బెంగళూరుకు చెందిన ముబారక్‌కు అందిస్తారని, బేబే కుట్టప్పన్ రాజమండ్రి నుంచి గంజాయి తీసుకుని వచ్చి పలు బస్సులు మారుస్తూ కేరళకు చెందిన సలీంకు చేరుస్తారని తమ విచారణలో తేలిందన్నారు. గంజాయి భారీగా తరలిస్తున్నారన్న సమాచారంతో సీఐ దాచేపల్లి రంగనాథ్, ఒంగోలు సెబ్ సీఐ కే వంశీధర్‌తో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని వీరు చాకచక్యంగా నిందితులను అదుపులోకి తీసుకున్నారని డీఎస్పీ వివరించారు. ముగ్గురిపై ఆదివారం కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచినట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించిన సీఐ రంగనాథ్, ఒంగోలు సెబ్ సీఐ కే వంశీధర్, టంగుటూరు ఎస్సై ఏ నాగేశ్వరరావులను ఎస్పీ పరమేశ్వరరెడ్డి ప్రత్యేకంగా అభినందించినట్లు డీఎస్పీ కిషోర్‌బాబు వివరించారు.

విషపు గుళికలు తిని వివాహిత ఆత్మహత్య


వెంకటలక్ష్మి మృతదేహం

గిద్దలూరు రూరల్: విషపు గుళికలు తిని వివాహిత ఆత్మహత్య పాల్పడింది. ఈ ఘటన తిమ్మాపురంలో శనివారం రాత్రి జరగ్గా..ఆదివారం ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. వివరాల్లోకి వెళితే.. వెంకటలక్ష్మి(28) కుటుంబ కలహాలతో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో విష గుళికలు మింగి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెను గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పోలియో రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సురేష్


సింగరాయకొండ ఆర్టీసీ బస్టాండ్‌లో పల్స్ పోలియో కార్యక్రమంలో మంత్రి సురేష్

సింగరాయకొండ(మర్రిపూడి): పోలియో రహిత సమాజాన్ని సృష్టించటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి చిన్నారికీ పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ విజ్ఞప్తి చేశారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మంత్రి సురేష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించిందని, ఎవరూ పోలియో బారిన పడకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. సీనియర్ డాక్టర్ ధీరేందర్ మాట్లాడుతూ మండలంలో 4,639 మంది చిన్నారులు ఉన్నారని, వీరందరికీ పోలియో చుక్కలు వేసేందుకు 37 కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. వీటితో పాటు ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్ లో కూడా ప్రత్యేకంగా కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. స్థానిక రైల్వేస్టేషన్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు యేల్చూరి భవాని పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. డాక్టర్లు చైతన్యకృష్ణ, డాక్టర్ వంశీధర్, డాక్టర్ ఉజ్వల, పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, షేక్ సుల్తాన్, గోళ్లమూడి సుందరరామిరెడ్డి, షేక్ సందాని బాషా, క్లబ్ సెక్రటరీ కొత్తమాసు ఉదయలక్ష్మి, ట్రెజరర్ శ్రీరాం సుశీల, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోవర్టులను ఏరిపారేస్తాం

- ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారు
- 'రా ఎన్టీఆర్ 2.0' వ్యవస్థాపకుడు నల్లూరి సాయి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రా ఎన్టీఆర్ వ్యవస్థాపకుడు నల్లూరి సాయి

ఒంగోలు టౌన్: రాజకీయాలకు అతీతంగా సేవ చేస్తున్న 'రా ఎన్టీఆర్ 2.0' సంస్థలో కొందరు కోవర్టు ఆపరేషన్లు చేయిస్తున్నారని, కౌంటర్ టీంలతో కోవర్టులను ఏరిపారేస్తామని ఆ సంస్థ వ్యవస్థాపకుడు నల్లూరి సాయి చెప్పారు. నగరంలోని ఓ రెస్టారెంట్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహజంగా కోవర్టు ఆపరేషన్లు అనేవి రాజకీయాల్లో, పెద్ద పెద్ద వ్యాపారాల్లో జరుగుతాయని, సేవా సంస్థలో కోవర్టు ఆపరేషన్లు చేయించడం ఎందుకో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలోనూ లేరని, ఆయన ఏ రాజకీయ పార్టీకి సపోర్ట్ చేయడం లేదని, అసలు రాజకీయాల వైపు తొంగి చూడడం లేదని స్పష్టం చేశారు. ఎన్టీఆర్‌కు ఎలాంటి రాజకీయ ఆలోచనలు లేవని, కేవలం సేవ చేయాలని మాత్రమే ఆలోచిస్తున్నారని అన్నారు. కానీ రాష్ట్రంలో స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేస్తున్న 'రా ఎన్టీఆర్' సంస్థలో కోవర్టులను పంపించి సంస్థ ఏదో తప్పు చేస్తున్నట్టు క్రియేట్ చేస్తున్నారని ఆరోపించారు. ఇది ఎవరు చేస్తున్నారో, ఎందుకు చేస్తున్నారో మాకు తెలియదు, మేము మాత్రం స్వచ్ఛందంగా సేవ చేయడానికే వచ్చాం అన్నారు. త్వరలోనే కౌంటర్ టీంలను ఏర్పాటు చేస్తున్నామని, కన్నతల్లి లాంటి సంస్థను ద్రోహం చేస్తున్న వారిని క్షమించేది లేదన్నారు. రానున్న 5 సంవత్సరాల్లో 5 అంశాల మీద సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భావితరానికి బాట, యువతరానికి తోడు, యుద్ధానికి ఆయుధం, చేసే వ్యవసాయానికి తీసే కలుపు, మిషన్ 2029 పేరిట కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వివరించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థులకు చాలా చేస్తున్నారని, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, రేపటి తరానికి ప్రతినిధులైన విద్యార్థుల కోసం భావితరాలకు బాట పేరుతో సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. సమావేశంలో సంస్థ ప్రతినిధులు దుర్గా ప్రసాద్, కిశోర్, శివ, నగర మణి, రంజీత్, గుర్రం మణి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి


గజమాలతో ఎమ్మెల్యేలు కేపీ, అన్నాలను సత్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు


కేపీ నాగార్జునరెడ్డిని పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే అన్నా

గిద్దలూరురూరల్ (బేస్తవారిపేట): ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది, ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసిందని వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎస్ఎస్ ప్లాజాలో నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబుతో కలిసి ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఆర్యవైశ్యులకు గత టీడీపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. సీఎం జగన్ పాలనలోనే అన్ని విధాలుగా మేలు జరిగిందన్నారు. ఆర్యవైశ్య కుటుంబాలకు అండగా ఉంటానని, వారి వ్యాపార అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ 15 ఏళ్లగా గిద్దలూరు నియోజకవర్గ ప్రజల చూపించిన అభిమానం వెలకట్టలేనిదన్నారు. సీఎం వైఎస్ జగనన్న ఆదేశాల మేరకు తాను మార్కాపురం నుంచి, గిద్దలూరు నుంచి కేపీ నాగార్జున రెడ్డి పోటీ చేస్తున్నామన్నారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోట నరసింహులు, మాజీ సర్పంచ్ శివపురం సురేంద్రకుమార్, కోఆప్షన్ సభ్యుడు దమ్మాల జనార్దన్, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షుడు గర్రె సత్యనారాయణ, నాయకులు బాదం గోపాల్, పరుచూరి నాగేశ్వరరావు, గర్రె చిరంజీవి, పెండేలా కిరణ్, గర్రె వెంకట సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో విజయం

కంభం: అందరి సహకారంతో గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించబోతోందని మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కేపీ నాగార్జునరెడ్డి, అన్నా వెంకటరాంబాబు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య అన్నపూర్ణసత్రంలో ఆదివారం సాయంత్రం ఆర్యవైశ్య నాయకులతో ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహించారు. అన్నా రాంబాబు మాట్లాడుతూ గత పదిహేనుళ్ళుగా తనకు ఏవిధంగా సహకారం అందించి అండగా నిలిచారో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గానికి వచ్చిన కేపీ నాగార్జునరెడ్డి కి అదే విధంగా సహకారం అందించి గెలిపించుకోవాలని కోరారు. నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటానన్నారు. ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారస్తులు ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాల మురళీక్రిష్ణ, మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ షంషీర్ అలీబేగ్, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రావూర జనార్దన్, శ్రీశైలం కాణిపాకం నిత్యాన్నదాన సత్రాల అధ్యక్షుడు ఒగ్గువెంకట శ్రీనివాసులు, వాసవీ విద్యాసంస్థల చైర్మన్ గోళ్ళసుబ్బరత్నం, భద్రీ, రావూరి రమేష్ పాల్గొన్నారు.

పథకాలు అందాలంటే..జగనన్నే రావాలి


దర్శి 8వ వార్డులో శివప్రసాద్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న స్థానికులు

- వైఎస్సార్ సీపీతోనే పేదలందరికీ న్యాయం
- 8వ వార్డులో మన ఊరు–మనశివన్న
- హాజరైన నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

దర్శి: పేదలకు పథకాలు అందాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 8వ వార్డులో మన ఊరు మన శివన్న కార్యక్రమం ఆదివారం కౌన్సిలర్ మేడం మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు ఘన స్వాగతం పలికారు. వార్డులో స్థానికులతో మాట్లాడి సమస్యలపై చర్చించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగించారన్నారు. జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి బెంబేలెత్తిన చంద్రబాబు ప్యాకేజీ స్టార్ పవన్‌తో పొత్తు పెట్టుకొని ఎన్నికలకు వస్తున్నారన్నారు. తన పాలనలో మేలు జరిగితే ఓటు వేయండని అడిగే దమ్మున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లుగా దర్శి నియోజకవర్గాన్ని కనిపెట్టుకొని అందరికీ అండగా ఉంటున్నామని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ వెంకాయమ్మ మాట్లాడుతూ నాడు-నేడు, అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెడితే దాన్ని అడ్డుకున్న వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. కార్యక్రమంలో కాపా రమణారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ఎం భాషా, వ్యవసాయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీపీ సుధాఅచ్చయ్య, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కట్టెకోట హరీష్, కౌన్సిలర్లు జగన్నాథం మోహన్‌బాబు, తుళ్లూరి బాబురావు, పెద్దిరెడ్డి నారాయణమ్మ, నారాయణరెడ్డి, ఆవుల జ్యోతి శివారెడ్డి, నెట్ కాప్ డైరెక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ విమల రామకృష్ణ, ఏపీ ముస్లిం వెల్ఫేర్ నియోజకవర్గ అధ్యక్షుడు సాదాగర్ రహమ్‌తుల్లా, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు సోముదుర్గారెడ్డి, కొరివి మునలయ్య, వెన్నపూస బాపిరెడ్డి, కరిపిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

చేపలవేటకు వెళ్లి పలకల కార్మికుడు మృతి

మార్కాపురంరూరల్: చేపల వేటకు వెళ్లి కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని వేములకోట గ్రామ సమీపంలో ఉన్న గుండ్లకమ్మ వద్ద జరిగింది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన బొప్పరాజు కాశయ్య (35) చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటికుంటలో పడి మృతి చెందాడు. పలకల కార్మికునిగా పనిచేస్తున్న కాశయ్య ఆదివారం సెలవు రోజు కావడంతో గ్రామ శివార్లలో ఉన్న గుండ్లకమ్మలో చేపలవేటకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడ్డాడు. పూడిక ఉండటంతో బయటకు రాలేక మృతి చెందాడు. మధ్యాహ్నం సమయంలో గొర్రెల కాపరులుచూసి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతునికి భార్య భూదేవి, కుమారుడు ప్రశాంత్ ఉన్నాడు.

అదుపుతప్పి ఆటో బోల్తా


ప్రమాదంలో నుజ్జయిన ఆటో


ఆటో డ్రైవర్ రామలింగయ్య


క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలిస్తూ..

- నలుగురికి తీవ్ర గాయాలు
- మరో ఆరుగురికి స్వల్ప గాయాలు
- మిర్చి కోతలకు వెళ్లి వస్తుండగా ప్రమాదం

సీఎస్‌పురం(పామూరు): అతివేగంతో ఆటో బోల్తా పడి 10 మందికి గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆదివారం మధ్యాహ్నం మండలంలోని రామాపురం గ్రామ ఆర్చి సమీపంలో సీఎస్‌పురం నుంచి కనిగిరికి వెళ్లే రోడ్డులో జరిగింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని మైలుచర్ల గ్రామానికి చెందిన 17 మంది గ్రామంలోని రామలింగయ్య ఆటోలో అదే మండలం గోగులపల్లెవద్ద మిర్చితోటలో మిర్చి కోసేందుకు కూలీపనులకు వెళ్లారు. పనులు ముగించుకొని తిరిగి వస్తుండగా ఆటో అదుపుతప్పి బోల్తాకొట్టి రోడ్డుపక్కన ఉన్న చెట్లను ఢీకొట్టింది. ప్రమాదంలో కొండమోలు చందు అనే మహిళలకు కుడికాలు విరిగింది. కొండమ్మ, తిరుపతమ్మలకు కుడి చేయి విరిగాయి. ఆటో డ్రైవర్ రామలింగయ్యకు తలకు గాయమైంది. కాగా మరో ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఘటనపై 108 సిబ్బందికి సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకుని ప్రథమచికిత్స అనంతరం వారిని పామూరులోని వైద్యశాలకు తరలించారు. మిగిలిన వారిని వైద్య పరీక్షల నిమిత్తం సమీపంలోని వారు వేరే వాహనంలో పామూరు తరలించి వైద్యపరీక్షలు చేయించారు. అతి వేగంతోపాటు ఎక్కువ మందితో వెళ్లడమే ప్రమాదమని కారణంగా తెలుస్తుంది.

టెట్ పరీక్షకు 135 మంది గైర్హాజరు

ఒంగోలు: ఆదివారం రెండు విడతలుగా 5 సెంటర్లలో జరిగిన టీచర్స్ ఎలిజిబులిటీ టెస్టు(టెట్) పరీక్షకు 135 మంది గైర్హాజరైనట్లు డీఈవో డి.సుభద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 5 సెంటర్లలో 1561 మంది హాజరుకావాల్సి ఉండగా 1426 మంది మాత్రమే హాజరయ్యారు.

సెంటర్ వారీగా హాజరైన వారి వివరాలు

సెంటర్	ఉదయం			సాయంత్రం		
	మొత్తం అభ్యర్థులు	హాజరైన వారు	గైర్హాజరైన వారు	మొత్తం అభ్యర్థులు	హాజరైన వారు	గైర్హాజరైన వారు
నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చెస్ యాక్షన్ ఇండియా	240	226	14	240	220	20
క్విస్ కాలేజీ	151	143	8	150	137	13
రైజ్ ప్రకాశం	100	95	5	100	90	10
రైజ్ గాంధీ	150	140	10	150	140	10
డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కాలేజీ	140	118	22	140	117	23
మొత్తం	781	722	59	780	704	76